**అర్ధరాత్రి దాటింతర్వాత కూడా నిద్ర రాకపోవడంతో, పడక గదిలోంచి బయటకొచ్చాడు నరేంద్ర.**

కాసేపు హాల్లో కూర్చున్నాడు. టి.వి. ఆన్ చేసాడు. ఛానల్స్ తిప్పుతూ కూర్చుండిపోయాడు. వ్యాపార ప్రకటనలు, భక్తి కార్యక్రమాలు సినిమా పాటలు, మసాలా దృశ్యాలు, స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వార్తలు దృశ్యం తర్వాత దృశ్యం కదిలిపోతూ వుంది.

నరేంద్రకు తలనొప్పి ఇంకా ఎక్కువైనట్లు అనిపించి, టి.వి. ఆఫ్ చేసి పడగ్గదిలోకి తొంగిచూసాడు.

పద్మ ఆదమరచి నిద్ర పోతోంది. దేనికో తెలియదు కానీ ఆమె మొహంలో ఏదో ఆందోళన కనపడుతోంది. సాయంత్రం ఆమె ఆఫీసు నుండి మొహం వేలాడేసుకునే వచ్చింది. కారణం ఏమిటని అడిగాడు కానీ పద్మం ఏం లేదంది.

ఏం లేదని అందంటే ఏదో ఉందనే అర్థం ఇన్నేళ్ళ కాపురంలో నరేంద్రకు తెలియంది కాదు. అతడి టెన్షన్స్ అతడికీ వున్నాయి. కానీ వాటి గురించి ఎప్పుడూ పద్మతో చర్చించే ప్రయత్నం చెయ్యడతను.

వీధి తలుపు తీసుకుని బయటకొచ్చి లాక్ చేసుకుని, తాళం చెవి జేబులో వుంచుకుని వీధి దాటి, మెయిన్ రోడ్డుపైకి వచ్చాడు. చలిగాలి రివ్వుమంటోంది. నిండువెన్నెల.


ఊరిని రెండుగా విడగొడుతున్నట్లున్న జాతీయ రహదారి నిర్విరామంగా వాహనాలు వెడుతూనే ఉన్నాయి. అటు చెన్నై, ఇటు బెంగుళూరు. రెండు మహానగరాల్ని కలిపే రోడ్డు ఏమాత్రం తీరిక లేకుండా వుంది.

రోడ్డు పక్కన రెండు కార్లు ఆగివున్నాయి. పద్మశ్రీ థియేటర్ ముందు హోటల్ అర్ధరాత్రి కూడా సందడిగానే ఉంది.


కథ

# స్పర్శ

పలమనేరు బాలాజి



రాత్రానూ పద్మ ఆఫీసు నుండి పరమ విసుగ్గా రావటం, నిస్పృహగా పడక మీద వాలిపోవటం ముందులాగా ఆమె సమస్యలు గురించి తాను పట్టించుకోలేకపోవటం, కనీసం తన సమస్యల గురించి మాట మాత్రమైనా అడక్కపోవడం, పద్మ తనలో తాను కుమిలిపోతూ ఇద్దరి మధ్య అప్రకటిత యుద్ధమేదో జరుగుతున్నట్లు ఒకరితో ఒకరు నిశ్శబ్దంగా పోరాడుతున్నట్లు ఏదో భయం, ఆందోళన...



లోపల కూర్చోవటానికి కూడా స్థలం కనపడడం లేదు.

అక్కడి నుండి బయలుదేరాడు.

హైవే పక్కన ఊరికి కిలోమీటరు దూరంలో దాబా హోటల్స్ రెండు మూడున్నాయి. అక్కడిదాకా నడుచుకుంటూ వెళ్ళి టీ తాగి వద్దామనుకుని, మెల్లగా నడుస్తున్నాడు నరేంద్ర. ఛ... ఛ... వెధవ జీవితం, సుఖం, సంతోషం లేని జీవితం. ఇంత నిస్సారమైన బ్రతుకు బ్రతికేకంటే చస్తే మేలు.

ప్యాంట్ వేసుకోలేదు. టీ షర్టు, లుంగీతో నడుస్తున్న నరేంద్రకు లుంగీ అడ్డం పడుతూ నడక వేగాన్ని నియంత్రించడానికి శక్తి మేరా ప్రయత్నిస్తోంది.

చస్తే మేలు అనే ఆలోచన రాగానే క్షణం నడక ఆపి లుంగీని మడిచి మోకాళ్ళవరకూ కట్టుకుని, నడకను సాగించాడు.

ఎన్నెన్ని ఆశలతో, ఊహలతో, కోర్కెలతో జీవితాన్ని ఊహించుకున్నాడు? అయినా జరుగుతున్నదేమిటి?

ఆలోచనలు వెనక్కు వెడుతూ ఉన్నాయి.

పెళ్ళి... చదువు... బాల్యం... పల్లెటూరు... అక్క, చెల్లెలు, అన్నయ్య, తమ్ముడు, తాత, నానమ్మ... నాన్న... అమ్మ... ఎలిమెంటరి స్కూలు, హైస్కూలు, జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజి, పి.జి. చదివిన యూనివర్సిటీ... తనకొచ్చిన ఉద్యోగ అవకాశాలు... రాసిన పరీక్షలు, ఎదుర్కొన్న ఇంటర్వ్యూలు... పట్టుపట్టి సాధించిన ప్రభుత్వ ఉద్యోగం... కుదిరిన సంబంధం... పద్మతో తొలినాళ్ళ అనుభవం, మూడేళ్ళవుతున్నా అప్పుడప్పుడే పిల్లలు వద్దనుకోవడం. పద్మ ఆఫీసు, ఉద్యోగం, ఆమె తలనొప్పులు, సమస్యలు...మొదట్లో తాను ఓపిగ్గా విని తనను అనునయించటం, ఓదార్చటం, సర్దిచెప్పటం, అవసరమైతే ఒకటి రెండుసార్లు తనకు తోచిన సలహాలు ఇవ్వటం..ఆ తర్వాత ఆమె చెప్పేది అస్సలు వినిపించుకోకపోవటం... రాత్రానూ పద్మ ఆఫీసు నుండి పరమ విసుగ్గా రావటం, నిస్పృహగా పడక మీద వాలిపోవటం ముందులాగా ఆమె సమస్యలు గురించి తాను పట్టించుకోలేకపోవటం, కనీసం తన సమస్యల గురించి మాట మాత్రమైనా అడక్కపోవడం, పద్మ తనలో తాను కుమిలిపోతూ ఇద్దరి మధ్య అప్రకటిత యుద్ధమేదో జరుగుతున్నట్లు ఒకరితో ఒకరు నిశ్శబ్దంగా పోరాడుతున్నట్లు ఏదో భయం, ఆందోళన రాత్రిళ్ళు సరిగ్గా నిద్ర పట్టకపోవటాలు, ఉదయం నిద్ర లేచినా అలసటగా అనిపించటం, చేస్తున్న పనిలో ఎంతమాత్రం ఉత్సాహం లేకపోవటం, జీవితం పరమరోతగా విసుగ్గా అనిపిస్తుంటే... సాయంత్రాలు ఆఫీసు నుండి నేరుగా ఇంటికి రావటం మరచిపోయి చాలా కాలమవుతోంది.

జనం లేనిచోటు కోసం వెదుకులాట. ఎందుకో ఈ మధ్య మనుషుల ఉనికినే భరించలేకపోవటం మనుషులు మాట్లాడుతుంటే చిరాగ్గా, విసుగ్గా, అసహ్యంగా అనిపించటం. మనుషుల మొహాల్ని చూడాలంటే కూడా రోతగా వుండటం.

అయినా ఇదేం జబ్బో తెలియటం లేదు. మనుషుల్ని చూడకూడదని, తాకకూడదని, వినకూడదని వాళ్ళతో మాట్లాడకూడదని అనిపించటం తనకే విచిత్రంగా అనిపిస్తోంది. కానీ ఎందుకిట్లాంటి ఆలోచనలు వస్తున్నాయో మాత్రం అర్థం కావటం లేదు.

పైకి చెప్పలేక పోతున్నాడు. కానీ పద్మతో మాట్లాడ్డానిక్కూడా మనస్కరించటం లేదు. ముభావంగా వుండిపోతున్నాడు. పద్మ కూడా మూడీగా వుండిపోతుండటం వల్ల ఆమె తనలోని మార్పుని గమనించలేకపోయిందనుకున్నాడు. కానీ ఈ మధ్య... ఈ మధ్య అంటే క్రితంరోజే అతడికి వచ్చిన ఆలోచన అతడికి పిచ్చి పట్టేలా చేసింది.

తనకు అనిపిస్తున్నట్లుగానే పద్మకు కూడా మనుషుల వాసన గిట్టడం లేదేమో. తాను ఆమె పట్ల ఎంత నిరాసక్తంగా వుంటున్నాడో ఆమె కూడా తన పట్ల అంతే నిరాసక్తంగా వుంటోందేమో అనే భావన అతడ్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.

ఏం జరుగుతోంది? ఏం జరగబోతోంది? అనే ప్రశ్నలు అతడ్ని కలవరానికి గురి చేస్తున్నాయి.

ఈ ఆలోచన మొదలైనప్పట్నుంచి అంటే క్రితంరోజు సాయంత్రం నుండి అతడు పద్మను ప్రత్యేకంగా గమనిస్తూ వస్తున్నాడు.

ఆమెనట్లా అతడు గమనించటం, పరిశీలించటం జరిగి కనీసం- నింపాదిగా చూడ్డం జరిగి చాలా రోజులవుతోంది. ఈమధ్య కాలంలో కనీసం ఆమెతో అరగంటయినా ప్రశాంతంగా మాట్లాడుతూ గడిపింది లేదు.

ఇప్పుడిట్లా ఆమెను గమనిస్తూ వుంటే నరేంద్రకు పద్మ కొత్తగా కనిపిస్తోంది. ఆమె ఇదివరకటి పద్మ కాదనిపిస్తోంది. ఏదో సినిమాలో మాదిరి, జానపద కథలో మాదిరి పద్మ రూపంలోకి మరెవరో పరకాయ ప్రవేశం చేసినట్లే వుంది. ఈ పద్మ తన పద్మ కాదు. తనకు తెలిసిన పద్మ కానే కాదు.

ఆనాటి తన పద్మకు నవ్వటం తెలుసు. నవ్వించటమూ తెలుసు. కబుర్లు చెప్పటం తెలుసు, కవ్వించటం తెలుసు. తనకు ఇష్టమైన వంటకాల్ని శ్రద్ధగా చేసిపెట్టడం తెలుసు.

తనకంటే ముందు ఆమె ఆఫీసు నుండి వచ్చివుంటే తన కోసం ఏదైనా టిఫిన్ చేసిపెట్టడం తెలుసు. తన పుట్టిన రోజుని, పెండ్లి రోజుని ముందుగా ప్లాన్ చేసి అద్భుతంగా జరిపించటం తెలుసు.

తాను నిద్రపోయిన తర్వాత నిద్రపోవటం, తనకన్నా ముందే నిద్ర లేవటం తెలుసు, ముందుగా చెప్పా పెట్టకుండా సగంరోజు శెలవు పెట్టి మంచి బిర్యాని ప్యాక్ చేయించేసుకుని మధ్యాహ్నం భోజనాల వేళకు తన ఆఫీసుకే వచ్చేయటం తెలుసు. మరీ తీరిక లేకుండా పోతున్నపుడు ఎప్పుడైనా తన ఆఫీసు చిరునామాకు ఉత్తరాలు రాయటం తెలుసు.

ఆ పద్మకు జీవితం రుచి తెలుసు. కాలం, జీవితం విలువైనవని తెలుసు, కాలంతో పాటు ప్రవహించటం తెలుసు. ఇప్పుడున్నది ఆ పద్మ కాదు. తన పద్మ కానే కాదు.

తన పక్క నుండి దూసుకుపోతున్న కారు హారన్ మోతతో ఆలోచనల్నుండి తేరుకున్నాడు- నరేంద్ర.

దాబా హోటల్ దగ్గరకు వచ్చేసాడు. హోటల్ ముందు బెంగళూరు, తిరుపతి, చెన్నై వెళ్ళే బస్సులు, కార్లు ఆగివున్నాయి. హోటల్ సందడిగా వుంది.

కొబ్బరిబోండాలు, కూల్‌డ్రింక్స్, కాఫీ, టీలు తాగుతున్నవాళ్ళు, ఐస్‌క్రీమ్స్, టిఫిన్స్ తింటున్నవాళ్లు, సెల్‌ఫోన్స్‌తో బిజీగా వున్న వాళ్ళు బస్సుల్లోనే కూర్చుని నిద్ర పోతున్నవాళ్ళు.

ఆ బస్సు కదిలేంతవరకూ ఆ దృశ్యాన్ని అట్లాగే చూస్తుండిపోయాడు. మరికాస్సేపు అక్కడే నిలబడి ఆలోచించాడు.

వేడి టీ తెచ్చుకుని రోడ్డు దాటి, గుల్‌మొహల్ చెట్టుకింద నిలబడ్డాడు. చుట్టూ వెన్నెల, కొంచెం దూరంగా రోడ్డు, వాహనాలు. చలిగాలికి టీ చల్లారిపోతుంటే... గబగబా టీ తాగేసాడు. అరచేతుల్తో చెంపల్ని రుద్దుకున్నాడు. రెండు రోజుల గడ్డం గరుగ్గా అరచేతులకు తగిలింది.

ఈ మధ్య రోజు షేవింగ్ చేసుకోకపోవటం గుర్తుకు వచ్చింది. తల విదిల్చాడు.

ఇదివరకు తనను కలవరపరచిన విషయాల్ని, ఇందాకటి తన ఆలోచనల్ని మరోసారి మననం చేసుకున్నాడు.

ఇదివరకు తను పద్మ గురించి ఆలోచించిన విధంగానే ఇప్పుడు పద్మ తన గురించి ఆలోచిస్తే ఎట్లా వుంటుందా అని ఆలోచించే ప్రయత్నం చేసాడు.

అవును నరేంద్ర ఇదివరకటి నరేంద్ర కాదు.

ఇప్పటి నరేంద్ర కొత్తగా వున్నాడు.

ఏదో సినిమాలో మాదిరి, జానపద కథలో మాదిరి నరేంద్ర రూపంలోకి మరెవరో పరకాయ ప్రవేశం చేసినట్లే వుంది. ఈ నరేంద్ర తన నరేంద్ర కాదు. తనకు తెలిసిన నరేంద్ర కానే కాదు. అనుకుంటుందేమో పద్మ... అనిపించింది నరేంద్రకు.

నిజమే కదా. ఆనాటి నరేంద్రకు నవ్వటం తెలుసు. నవ్వించటమూ తెలుసు. అప్పుడప్పుడు వంటగదిలోకి పద్మను అస్సలు రానివ్వకుండా కొత్త వంటకాలతో ప్రయోగాలు చెయ్యడం తెలుసు. అప్పుడప్పుడు ఆఫీసుకు సెలవుపెట్టి పద్మను ఎటైనా తీసుకువెళ్ళడం తెలుసు. చిన్న చిన్న బహుమతుల్ని ఇవ్వటం తెలుసు. ఆనాటి నరేంద్రకు కవిత్వం రాయటం తెలుసు. కళ్ళెందుకు వున్నాయి కలలు కనటానికి, కలలెందుకు వస్తాయి?



భవిష్యత్ అవసరాలకు సరిపడా డబ్బు ఆదా చేసుకోవాలనే ఆరాటంలో ఆనందాన్ని నిలుపుకోవాలనే సత్యాన్ని; ఎంతకాలం బ్రతుకుతామో ఎవరికీ ముందుగా తెలియదు. కాబట్టి బ్రతికినంతకాలం ఆనందంగా బ్రతకాలనే సత్యాన్ని విస్మరించటం వల్ల జీవితంలో ఏం కోల్పోతున్నాడో నరేంద్రకు మెల్లగా అర్థం అవుతుంటే అక్కడి నుండి కదిలాడు.

బస్సుల చుట్టూ తిరుగుతూ కిటికీల వద్ద టీ, కాఫీ, టిఫిన్ రెడీ సార్...అని అరుస్తున్న హోటల్ కుర్రాళ్ళు. అర్ధరాత్రప్పుడు కూడా... అబ్బబ్బ ఏమి జనం. ఎంత హడావిడి! అనుకున్నాడు నరేంద్ర.

కొంచెం వేడి టీ కోసం కిలోమీటరు దూరం నడిరాత్రి రద్దీ రోడ్డు వెంట తను నడచిరావటంలో గల ఔచిత్యం గురించి అతడు ఆలోచించే పరిస్థితిలో లేడు. అతడి చూపంతా అక్కడ ఆగివున్న బస్సువైపే కేంద్రీకృతం అయివుంది. సీట్లోని ఆమె బలవంతంగా నిద్ర ఆపుకునే ప్రయత్నం చేస్తోంది. ఐదారేళ్ళ పాపను ఒడిలో వుంచుకుని మూసుకుపోతున్న కళ్ళను తెరిచే ప్రయత్నం చేస్తోంది. బాగా అలసిపోయిందన్నట్లు ఆమె ముఖం చెపుతోంది.

పక్కనే ఆమె భర్త భుజం మీద తల వాల్చేస్తూ వుంది. మళ్ళీ క్షణంలో తేరుకుని, రెండు చేతులతో పాపను పదిలంగా పట్టుకుంటూ నిద్రలోనే ముద్దు పెట్టుకొంటోంది. మరో చేత్తో జోకొడుతోంది. పసిపాప నిద్రకు తూలుతోంది. అతడు తన ఎడమచేత్తో ఆమెను నిద్రలోనే దగ్గరకు తీసుకుంటున్నాడు. కుడిచేత్తో పాపను తడుముకుంటున్నాడు.

ఆమె మొహం ప్రశాంతంగా వుంది.

వెన్నెల ఆమె మొహంపైన కదలాడుతోంది.

నిద్రపోతున్న ఆ ముగ్గురూ... ఒకరినొకరు పొదవిపట్టుకోవటం, పదిలంగా పట్టుకున్న ఆ చేతుల్ని వాళ్ళ మొహాల్లో కదలాడుతున్న చిరునవ్వుని కళ్ళార్పకుండా చూస్తుండిపోయాడు నరేంద్ర.

అతడికేదో అర్థమయినట్లే వుంది. అర్థం కానట్లూ వుంది.

ఎక్కడో ఏమిటో తనకు ఇంతవరకు తెలియని సత్యమేదో తెలిసి వస్తున్నట్లే వుంది. పాప నిద్రలోనే నవ్వుతోంది.

కన్నీళ్ళు తుడవటానికి, అని మనస్ఫూర్తిగా నిన్ను ప్రేమిద్దామంటే నా మనసు నువ్వయిపోయావ్ ప్రియతమా ఏం చేయను? అని కవిత్వం రాసుకున్న ఆ నరేంద్ర ఎక్కడ?

వృత్తిపరమైన పోటీలు, ఒత్తిళ్ళకు, ఆధునిక అవసరాలకు అప్పులకు, ఆదాలకు అలవాటు పడిపోయిన ఈ నరేంద్ర ఎక్కడ?

ఎంత సంపాదిస్తున్నాం. ఎంత ఖర్చు పెడుతున్నాం? ఎంత మిగల్చాలనుకుని ఎంత మిగులుస్తున్నాం. బంధువులొస్తే ఎంత ఖర్చయింది? పెండ్లికో, దేవరకో వెళితే ఎంత ఖర్చవుతుంది? అని లెక్కలు వేసుకునే ఈ నరేంద్ర పద్మకు కొత్తగా వింతగా కనిపించటంలో ఆశ్చర్యం ఏముంది.

ముందుగా కావలసినంత డబ్బు సంపాదించాలని, భవిష్యత్ అవసరాలకు సరిపడా డబ్బు ఆదా చేసుకోవాలనే ఆరాటంలో ఆనందాన్ని నిలుపుకోవాలనే సత్యాన్ని; ఎంతకాలం బ్రతుకుతామో ఎవరికీ ముందుగా తెలియదు. కాబట్టి బ్రతికినంతకాలం ఆనందంగా బ్రతకాలనే సత్యాన్ని విస్మరించటం వల్ల జీవితంలో ఏం కోల్పోతున్నాడో నరేంద్రకు మెల్లగా అర్థం అవుతుంటే అక్కడి నుండి కదిలాడు.

ఇద్దరిమధ్య దూరాల్ని దూరం చేసి, మనుసుల మధ్య కొత్త బంధానికి అర్థం చెప్పే మూడో వ్యక్తి అవసరం ఇంట్లో ఎంత వుందో అర్థం అయ్యేకొద్దీ అతడి నడకలో వేగం పెరగసాగింది.

ఆదాయాలు, వ్యయాలు, ఆదాలే కాదు మనుషులకు ముఖ్యమైంది. వీటన్నింటినీ మించి మనుషులకు ఇంకేమిటో కావాల్సి వుంది. మనుషులకే కాదు. మనసులక్కూడా ఏదో సాంత్వన కావాలి. అనుభూతుల్ని కోల్పోతున్న వేళ ఏదో స్పర్శ కావాల్సి ఉంది. ఆ చిట్టి చేతుల స్పర్శ కావాల్సి వుంది అనుకుంటూ నరేంద్ర తలుపు తెరిచాడు.